UNIVERSAL LIBRARY

OU_204511

UNIVERSAL LIBRARY

# పంచవటి

(ఖండ కావ్యము)

శ్రీ మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రిగారు

(అన్ని హక్కులు గ్రంథకర్తగారివి)

పబ్లిషర్సు :

ఏ. వి. రాం అండ్ కో, నర్సాపురం.

సోల్ సెల్లింగు ఏజంట్సు :

ప్రభాత్ అండ్ కో., పాలకొల్లు, బెజవాడ.

బుక్ సెల్లర్సు అండ్ స్టేషనర్సు.

వెల రు. 0—12—0

# పితృస్మరణ

దివనికి నిలువేల్పు నవవర్ష జలధర
శ్యామసుందరుఁడు శ్రీరామచంద్రుఁ
డెంత క్రోలినఁ దృప్తియే కొల్ప దేవనికిఁ
దారక బ్రహ్మగాంధర్వగీతి
అఖిలాండకోటి బ్రహ్మాండ మెవ్వని కను
పాపలోపలి పసిపాప యయ్యెఁ
గరగె నవ్వఁడు చంద్రకాంతమట్లు దినమ్ము
రామాయణమ్ము పారాయణమున
నా యశఃకాయు పితృశంకరాభిధేయు
భవ్య మాత్మయె నా దృష్టిపథమునందు
ద్యోతిలుత దివ్యమంగళజ్యోతి యగుచుఁ
బరమపావన శీతల ప్రభలతోడ !

# కవిప్రశంస

నృత్య సరస్వతీ కటక నిక్వణముం బ్రకటించుకొంచు సా
హిత్య సరస్వతీ హృదయ మిచ్చుచు గానసరస్వతింబలెన్
సత్య పదార్థ కీర్తనము సల్పెడు మత్కవితా సరస్వతీ
నిత్యత చాలు, స్వర్గమును నీరస మీ రససిద్ధిముందటన్.

మోదములోన మోదమయి పోదురు, ఖేదములోన ఖేదమై
పోదురు, సర్వమున్ గరగిపోవును వారలదృష్టి, వారి యా
హ్లాదవినోదముల్ కడు విలక్షణముల్, కవులన్న నిత్య సూ
ర్యోదయకాల మానససరోవరహంసలటుల్ రసప్రియుల్.

# కవి ప్రశంస

మా నవఖండ మండల సమన్విత రాజ్యము శాస్త్రవేదముల్
మానవశాస్త్ర మన్నవె ప్రమాణము లీపరిపాలనం బొకిం
తేని యెఱుంగరాని దొక హృద్గతభావనకాని దాననే
కానఁగవచ్చు మా రసజగద్వ్యవహార సమస్త శాఖలున్.

ఖిన్నతనేని తీపి గలిగించి దరిద్రుని భాగ్యవంతునిన్
భిన్నతలేని మార్గమునఁ బెట్టు కవీశ్వరు రాజ్యమందుఁ గ్రొ
కొన్నకొలంది నెల్లరకుఁ గొల్లరసానుభవంబు, రండు మీ
పున్నము పండివచ్చినది భోక్తలుగండు రసజ్ఞ శేఖరుల్.

ఆదిన్ మాదు రసప్రపంచము రసాలాకారతం జెందఁగా
స్వాధిష్ఠానముగాగఁజేసి కవితాశాఖన్ సుధామాధురిన్
నాదంబున్ వెడలింపఁడే ప్రణవఘంటంబోలి రామాయణ
ప్రాదుర్భావ వసంత కోకిలముగా వాల్మీకి సుశ్లోకియై.

కరగించున్ శిలనైన మాదు కవితాగంధర్వసంగీత కి
న్నరకంఠస్వర దేవతాహృదయసౌంద ర్యాప్సరోనృత్య సి
ద్ధరసాస్వాదన నిత్యనూతన మహోద్యద్రాజ్యలక్ష్మీధురం
ధర విద్యాధర చక్రవర్తి యదుగో! నక్షత్రలోకమ్మునన్.

ఆ విద్యాధరితో సువర్ణమయపీఠాసీనుఁడై యల్ల స్వే
చ్ఛావాతావరణంపు భోజసురభూజచ్ఛాయఁ గొల్వుండనే
యావాడే కవికాళిదాసరసరజ్యద్రాజరాజేశ్వరుం
డావాల్లభ్యరసప్రపంచములకే యైక్యానుసంధానముల్.

# రా మ దూ త

ఇదిగో! నీవు నిమిత్తమాత్రు; డగుమీ, యేనే సుమీ నిర్వహిం
చెద రామాయణమున్ సమస్తమును, నీ జిహ్వాస్థలిన్ నిల్చెదన్
పద స్మగ్రాముకుటీరవాసమునకున్, భావింప నేమాత్రమున్
హృదయస్వాస్థ్య మటన్న దే కుదురదో దీ కట్న వాసంబులన్.

పెడకుం బట్టినబుద్ధి త్రిప్పుకొను మబ్బీ! యెవ్వఁ డే గంగలోఁ
బడ నీకేమిర! చూచుకొమ్ము తరణోపాయమ్ము! సంసారమున్
గడువన్ నే ననువాఁడ లే నటర, నీ గగ్గోలె కానీ! యికం
గడికే యొకట్రిక నీదుకైత భగవత్ కైంకర్యమాగావుతన్!

ఉదయము పార్థివంబు వలయున్, ధ్వనియించిధ్వసించిపోవలెన్
హృదయము రామనామమున, నెల్లపుడున్ స్తుతిపాఠమన్న దే
యుదరనిమిత్తమై సలుపకుండ వలెన్, బరమోపశాంతి నె
మ్మది కవితాసమాధిన నిమగ్నముగా వలయున్ గృతిక్రియన్.

అతిపరమప్రశాంతహృదయమ్మున బ్రాహ్మముహూర్తమందు ని
కృతి నుపక్రమించుటయు తేపకడన్ విరమించుచుండుటన్
ప్రతిదినమందు నీవు పరిపాటి నొనర్చి రచించుటం దనా
హాతమునఁ గర్ణికాగ్రమున హాంసను స్తంభన చేయఁగావలెన్.

అప్పుడా బ్రాహ్మముహూర్తమందె యదిగో! యీ జానకీరామచంద్ర పరబ్రహ్మము వాయురూపిగ జగత్ సంచారముం జేసి తూరుపు రేకల్ తెలవారు నావల కొనర్చెన్ సుప్రబోధంబు ప్రాణివయిన్ బ్రాణివయిన్ దదీయకృపఁగంటే యెంతయు గాఢమో!

స్థాయి పారిజాతతరుమూలమున నాకు,
హాయి రామచింతనామృతమును,
నార్తి గలిగి భక్తులనుకొంటయే చాలు,
వచ్చి గంతు మీఁద వ్రాలుచుండు.

వేయు నేటికి మా రామవిభునివంటి
శ్యామసుందరమదనమోహనుఁడు లేఁడు!
అమ్మహాధర్మవీరు నామమ్మె చాలు
త్రిభువనమ్ములు మోహముద్రితము లగును.

నాకడ నీకొకింత యయినన్ గనవచ్చెన కోఁతిరూపు? నా యాకృతియందు దానిపాడ యైనను లేనిదె కోఁతి నంచు వాల్మీకి లిఖింపఁ గారణము లేదు మతేమిగును నేని భక్తిను నేకడ రామదూత నని యే నొకతోఁక దగిల్చికొంటయే.

ఎవఁడుర కోతి నే నంటర? యీశ్వర తేజమునన్ జనించి విష్ణువె హృదయంబుగాఁ గల మనోజవమారుతతుల్యవేగుడన్ నవమదనాభిరాముఁడను, నవ్వగు చిన్నకొలందిఁ కోఁతి నే యవునెడ నాదు పేర నెటు లయ్యెను సుందరకాండ మట్టులన్?

స్వాదువులౌ ఫలంబులను స్వచ్ఛము లైన జలంబులన్ మితా
స్వాదన చేసి చేసి తుది వాయువె భక్షణముం బొనర్చి వ్యా
సాదులు మున్ను హంసగమనాగమనమ్ము లెఱింగి యింద్రియో
న్మాద మడంచియే కవనమార్గముఁ బట్టిరిరా కుమారకా!

నాదసుధన్ గ్రహోపశమనమ్మయి పోయినయట్టి క్షుత్పిపా
సాదులతో శతాబ్దులు శతాబ్దులు యోగసమాధి నుండి ము
న్నాదిఋషీశ్వరుల్ ప్రకృతి కావల నిల్చి త్రికాలవేదులై
యేది ధ్వనింపఁజేసి రదె యీశ్వరవాణి సుమా కుమారకా!

స్థాయి గుదుర్చుకొమ్ము ఉభయసంధ్యలలో దినమున్ దినమ్ము గం
గా యమునా సరస్వతుల గానసుధారసధారనేఁ బ్రతి
స్నాయువు నంటికట్లు మలినమ్ములను తొలఁగఁ జేసికొమ్ము రా
మాయణసర్వకల్పక సమాధికి నే సమయమ్ముఁ జూచెదన్.

ఈ మహనీయయత్నము ఫలింపఁగ సర్వసుపర్వమౌళిమా
లామణిచక్రచుంబితము లక్ష్మణదేవసమేతజానకీ
రామపదాబ్జపావనపరాగము మౌళి నలంకరించి నీ
వీమెయి మానసముద్ర వహింపుమిదే నిను నావహించెదన్.

పావన మా సహస్రదళపద్మసువర్ణమయాలయంబులో
శ్రీవరుఁడైన రాఘవుఁడు చిన్మయుఁడై వెలుగొందుచుండ నీ
జీవనపుణ్యతీర్థమున శీఘ్రము క్రుంకిడి దాటిపొమ్ము మా
యావరణమ్ము, నామకుసుమార్చనవేళ యతిక్రమించెడిన్.

పోతనకన్నఁ బండితకవుల్ గల రెండఱో నాఁడు నేఁడు త
ద్రీతిఁ గవిత్వముల్ నడిపిరే తెనుఁగందున నెవ్వరేనియున్ ?
హేతువ దేమొ గుర్తెఱుఁగు మింతటిమేటికవిత్వమేని స్వ
జ్యోతి బహిర్గతం బగుట చొప్పడకున్న నిరర్థకం బగున్.

నీ వాఘ్రాణమవో త్వగింద్రియమవో నేత్రంబవో జిహ్వవో
కా వల్లే శ్రవణంబవేని మఱి యాకాశంబవో భూమివో
కా వట్లగ్నివయేని వాయువవునుం గా వింక నే మౌనవో
భావింపంగద వోయి రాఘువవర బ్రహ్మైక్యసంధాయకా !

లే వక్కోటను ద్వేషరాగములు చిత్తే లోభమోహాద్యములున్
దా వే సంర్ధ ధనమానమదమ్ములను మాత్సర్యమ్ములున్ వగ్రముల్
గా వీ వర్గము కాదు మోక్షమ్ములునుం గా వింక నే మౌనవో
భావింపంగద వోయి రాఘువవర బ్రహ్మైక్యసంధాయకా !

లే దే మాత్రము మృత్యుశంకయుని యుల్లే జాతిభేదం బనన్
రా దట్టే తలిదండ్రు లున్నదియుఁ దీరా జన్మమే నస్తి దై
నీ దస్సృట్టిదె లేక యాత్మ యొకఁడే నిత్యాత్మదీపాంకురం
ప్రాసద్యాపమనుఁ జెంపు రాఘువవర బ్రహ్మైక్యసంధాయకా.

# పంచవటి

ఎవిరో లీలల నేల చూపెదవు మే మింకేమియున్ గోర మె
కట-వ యేదీ యొకసారి చూపఁగదె యా గోదావరీతీరపం
చవటీపర్ణకుటీరవాసమునివేషం బేకపత్నీవ్రత
స్తవనీయమ్ముఁ బ్రసన్నరాఘవము సీతాలక్ష్మణోపేతమున్ !

ఎవ రా పుణ్యతపోవనాంతరములో నేకాంతవాసమ్మునన్
లవలీపల్లవశయ్యపై ? నరుఁడు లీలామానుషుం డైన రా
ఘవుఁడేనా ? మఱి యెవ్వ రా వరస? సాక్షాదాదిలక్ష్మ్యంశసం
భవ యా భూసుత సీతయా? శత మివే భక్తిప్రపూర్ణాంజలుల్!

అవ్వుఁ గానీ మన లక్ష్మణుం డెచట ? శయ్యాకల్పనానంతరం
బవలం బోయెను పత్రపుష్పఫలతోయార్థంబు వేపోడు లా
యువురా లక్ష్మణ నీకు! మాట యనుకొంచుండంగ నే వచ్చినాఁ
డవురా! యెన్ని ఫలంబులన్ గుడువఁ బెట్టన్ దెచ్చియున్నాఁవురా!

మధురంగఁ బండుకండులను మాపును జేపును దెచ్చియున్నవున్
వదినకుఁ జేతికిచ్చెదవు, వారిది భుక్తియు నీది తృప్తియున్
క్షుధ యెటు పోయెఁ బండె రుచిచూడ నహో! జలమే నిగ్రోలకే
బ్రదుకఁగ వచ్చునే పవనపారణమాత్రముతోన లక్ష్మణా !

ఎటు శమియించుచున్నది జ్వలింపక లో జఠరాగ్ని వాయు వే
మిటొ యటు భుక్తిగాఁ బరిణమించి క్షుధన్ సుధజేయు టేమిటో
ఇటు లొనరింప శేషఫణి కీ యవతారము వొటఁ జెల్లె నం
తటి ఘనమైన దీ యఘటనాఘటనా పటిమంబు లక్ష్మణా !

స్థిరతరం బైన యోగసంసిద్ధిఁ జేసి
చిత్తమే క్షీరసాగరస్థితి వహింపఁ
బాలకరగల నాలీలఁ గ్రోలు నీకు
నీఫలజలంబు లెటు రుచియించుఁ దండ్రీ!

అడవిని గ్రొత్తగ్రొత్త లయినట్టి ఫలంబులు దెచ్చి చేతి కి
చ్చెదు సఖ్య మెల్లఁ దగ్గుచిచి శేషము లీ వెఱిఁగించుచుంట సా
వడి కొని తెత్తు నీ వనుచు భ్రాంతి వహింపర మేని యంతప్రే
ముడిగలయన్నయుఁ బదినెముట్టుదు రేఫలముం గొఁడేనియున్?

చూచుచునున్న యొల్లుదినుచుఁ దినుచున్నటు చూచు నీవు మా
చూచుచునే ఫలంబుల రుచుల్ గ్రహియింతు [illegible] కాలఁపై
వై చుక కాదు, కేవలము నాసుకి నీ వనుమాట నాలికన్
దోఁచదు మానుషత్వమున దోఁగిన హేతువుచేత లక్ష్మణా!

వలపున కచ్చమౌ మొగలివంటిది నీచెలి, నీవు భోగిమం
డలమకుటాయమానుఁడవు, నైజముగా నవకామమహావనో
జ్వలత క్షణక్షణంబును బొసంగును నాగకులమ్ము; కట్లు రాఁ
గలిగితి చుట్టవేసుక సుఖంబుగ బ్రొద్దులు పుచ్చుకుండఁగన్.

పదముల వంటి వేడడిని పాపము నీ వెనువెంట రాఁగ నీ
వదినకుఁ దోడుతోడు వనవాస మొనర్చును లెమ్ము లక్ష్మణా!
ముదలరొసంగు మంచు సుభ్రపూజ్య సుమిత్ర యనంగ నాఁడు నీ
హృదినెఱిఁగింతువొక్కొ! హృదయేశ్వరి యుమ్మలికంబు వాయఁగన్.

వల దనువాఁడ నావసనివాసముకుం గొనిపోవఁగాఁ గుతూ
హల మది లేదనా? జనకు లా గురుపాదులు పేరుఁ బెట్టి రూ
ర్మిళ యన, నీ కనాగత మెఱింగిన యంత మహర్షి వాక్కు ని
ష్ఫల మగునే పరస్పరముఁ బాయుట తప్పని తప్ప దెట్టులన్.

జనకునియాజ్ఞచే వనికి సాగఁగ నుండిన యట్టి నేను నీ
జనకుని యానతి యమ్మునిస్మృతి నూను టసంగతంబు; తో
డన గొనిపోదు ప్రాణమిచటన్ బడియుండు శరీరమంచుఁ దె
ల్పినదయిఁ గాదె నిన్నుడుగు వేయగ నిచ్చినదాన లక్ష్మణా!

ఎటనో యున్న దయోధ్య, యుండినను నీ యిల్లాలు, నీవుంటి వి
య్యటవిన్ బంచవటీ శిలాతలమునం, దా నేమి యేకత్ర యు
న్నటులే కా సతి యోగనిద్రను త్వదీయాత్మానుసంధానతన్
ఘటముల్ దూరములైన నేమి మతు లొక్కండైన నంతర్ముఖా!

అణుమాత్ర చ్యుతి లేని యోగమున నిత్యస్వచ్ఛ మాణిక్య ద
ర్పణమౌ నీహృదయంబులోఁ బ్రతిఫలింపన్ నిన్ను నే నిప్పను
క్షణమున్ జూచుట లేదొ, యీయమ యునిశ్వాసోర్మిరూపం బెల
క్ష్మణ, కై సేయదొ నీకు నా మకువియోగంబాట యింకెట్టులో?

ఆనాఁడో కౌశికయాగ చేతి కడగా నాయన్న యీపర్ణశా
లానిర్మాణ మొనర్చినాఁడ, వొకవేళన్ నిద్దురం జేసి తే
యేనాఁ డట్టినిశీథమం దయినఁ దండ్రీ లక్ష్మణా! యట్టె యా
సీనుం డయ్యెద వల్ల ప్రాంగణశిలాసింహాసనంబందునన్.

వర నిద్రింతురు పూజ్యపాదు లదిగో! పాషాణసింహాసనం
బెదురుం జూచుచు ముందు నీ వొకఁడవై యేకాకివై కూరుచుం
డెదుగా రే తెలవారుచుండ గుడికిపాటే లేక సూత్రంబుగా
నది శబ్దించిన నిందుఁ జాగరుకుండవు గదోయీ! నీవి వీరవ్రతా!

లలితంపు గేహాంతర శాంత సౌఖ్యంబుగ్ర ప్రాకారమందు నే
తాలవలీ లతాంగులతలన్ గోరి [illegible] నాటి నేర్పి
రాలను బెంచ మిగావదిన గవ్యాదితాప మహర్షి [illegible] కా
లోలు శిలావితర్ద్రికలఁ బొల్చిన చందనమూలాల [illegible].

స్వచ్ఛాకాశ గభీరపర్వతదరీ సాంద్రాటవీ నిర్ఝరీ
స్వేచ్ఛాగానపరీత మైన ప్రకృతి స్నేహానుబంధమ్ముతో
స్వచ్ఛందానిలభుక్తితోఁ దప మిటుల్ సాగింతువే పుణ్యవ
ల్లీచ్ఛాయాసుఖ వేదికన్ విషయనిర్లిప్తాంతరంగమ్మునన్.

చందనమూలదేశమున స్వచ్ఛశిలాఫలకమ్మునందు నా
నందతరంగముగ్ధనయనమ్ములతో బొమ లెత్తి చూతువే
యెందుల కోయి! మా రఘుకులేశువియానతికన్న నీకుఁ గో
రం దగినట్టి దేది యొకరవ్వయు లేదు గదోయి లక్ష్మణా!

అంతసమాధినిష్ఠుఁడవె యయ్యును జీమ చిటుక్కు మన్న గు
ర్తింతువు విల్లు నమ్ముల ధరింతువు భద్రము ఘోరరాక్షసా
క్రాంతము ప్రాంతమంతయును రక్షణభారము నీకుఁ బెట్టి ని
శ్చింతగ నిద్రఁ జెందెదరు సీతయు శ్రీరఘురామచంద్రుడున్.

అమితప్రోజ్జ్వల మైన నీయమృతదేహచ్ఛాయ యీయంధకా
రమునన్ జైతము దృక్పథంబును సువర్ణస్నాన మాడించెదున్
సుమనోజ్ఞం బగు నీస్వరూప మటులే చూడంగఁ జూడంగ ని
ర్నిమిషంబై నయనద్వయంబును మనోనేత్రంబు విప్పారెడిన్.

ఏ వ్యావృత్తి యొనర్పఁగా లేక నిరతం బీ దైవసృష్టిక్రియా
కావ్యగ్రంథము నే పఠింపఁగను చన్ గంభీర శైలార్థి మా
నవ్యాఖ్యల్ పఠించి చూచు మునిబృందం బంతరార్థం బిటన్
సువ్యక్తంబు భవన్ముఖంబున నొనర్చున్ భావ్యకారప్రభూ !

నీ వా యన్నయు నివ్వనిన్ వెడలినన్ మీ యశ్వినీదేవతా
లావణ్యాధిక రామణీయకతనూలాలిత్యముం గ్రోలఁగా
మీ వెంటం బడి దేహభాన మన లేమీ లేకయే వచ్చి మీ
భావైక్యంబునఁ జొచ్చుటే యిచట జీవన్ముక్తి బుష్యాళికిన్.

అఖిలార్థకామ సమన్వయ ప్రాశిత
పరమ స్వధర్మనిర్వహణచణులు
ఆలోక్యమాన పిపీలికాదిబ్రహ్మ
పర్యంత తుల్య స్వభావ రమ్యు
లుపనిష త్పుణ్య పీయూష పాన విశేష
దినదిన నవనవోత్తేజితాత్మ
లాజ్ఞానిరీక్షక హంసవాహాన దహ
రాకాశ వీధీ విహారదృష్టు

లత్యాధిక పంచవర్ణమయ ప్రభూత
చిత్రశాలామంది రాంతర జీవ దేవ
విరతి సుఖ లోలు రతిపూజనీయు లైన
స్థానములు గదయ్య! మీ శ్రోత్రమండలంబు.

అత్ర్యాది సప్తమహాఋషుల్ వారత
చ్చరణసంస్పర్శయె స్పర్శవేధి
అతఁడె యాపస్తంబుఁ డావృత్తచక్షువు
కేవల బ్రహ్మపదావలంబి
యా నారదుఁడు తురీయాతీతుఁ డాకాశ
గమన దూరశ్రవణములవాఁడు
అవలి జాబాలి యత్యద్భుతావహ పర
కాయ ప్రవేశలాఘవము గలఁడు
సంయములు వార లరుగో! స్వచ్ఛందమరణు
లాటయే గాక నశరీర మైనయట్టి
స్వర్గసుఖ మందు రని పూజ సలుపు టేరు
లోకసంగ్రహణార్థ మానే కదయ్య!

ఎట నేత్రవిగాని యేమృగము నేని వేయకే పోఁగఁగ
న్నటులేచూచుదయాంబురాసులుగదయ్యా! నీవు నీయన్నయే
మిటికై తాల్చెద రా శరాసనములన్ మీ రట్టు లెల్లప్పు ద
న్నటు లీఘోరవనస్థలీదనుజసంహారం బాకం డుండెగా!

వదిలెదము లక్ష్మణా! ఇచటి పంచవటీతటి నింతదాఁటిన౯
విడలుచు నూఁగారం బిసుక వేసిన రాలనియట్టు లెందుఁ ద
త్పదదళితంబు గాని దగుపట్టుగ వారల మృగ్యక్షేత్రుల౯
మొదలగు జంతువేదియును మింటను బాఱును పక్షిసైతము౯.

అప్పురా! యెంతటివింత సాజముగ మాంసాహారియగు క్రూరజం
తువు నేఁడిచట౯ డాఁగుఁడుహింస సాహసం జేసినే కాని దా
నప్పుడైఁ పోయినయట్టి మాంసపు నోరింత౯ మూర్ఛ లేదయ్యె వా
స్తవిక స్వస్థితికన్న మిన్న నడుమంత్రం బెంత దుస్సాధము౯.

మణిదీపికా స్వప్నమందిరాంతఃస్ఫుర
 స్థల హంసతూలికాతల్పములఁ గావు
చంద్రకాంతోపలాస్థానమంటపమధ్య
 నవరత్న సింహాసనంబు గాని
వైడూర్య నీల గోమేధిక మరకత
 విద్రుమ పాదుకావితతి యొండె
సమయజ్ఞ సేవక స్ఫటికపాత్రానీత
 బహువిధ ప్రసవాసవములు గాని

చతురుదధి మేఖలా వలయిత సమస్త
భూతధాత్రీశ్వరీ కరాంబుజముగాని
రామవనవాస దీక్షాధురంధరతను
నింతయు నడల్పఁజాల వయ్యెను గదయ్య

అమితప్రేమరసప్రసన్నను నయౌదార్యన్ వీనుకే గాదు త
న్మమతాగంధము పాఱనీయుఁ డహహా! మా జానకీజాని ప్రే
మ మయు త్యాగమయు స్వధర్మమయు సంసారస్వరూపమ్మధ్యే
యము మాకెల్లఫ్రుడల్లదే యొసగు నత్యంతాత్మమాధుర్యమున్.

యమనియమాదులన్ శమదమాకులచేతను జిత్తశాంతి మున్
దమరుచుకొన్న వీరపురుషాగ్రణి యాటన యట్టి రాజభో
గమును బరిత్యజించెఁ దృణకల్పముగా నొనరించి వానిస్వ
మ్యాయమునను సామ్రాజ్యమాతఃకృపాప్రాతసిద్ధికి నద్దియున్నదే!

పితృవాక్పాలనకై కరస్థమగు పృథ్వీరాజ్యమెల్లన్ దృణీ
కృతమ్ముం జేసినయట్టి యన్న హృదయప్రీత్యర్థమై యెల్లజీ
విత మిట్లర్పణఁ జేసి విస్మితుఁగఁ గావించితే శిరోధార్యమ
ప్రతిమానమ్ము భవచ్చరిత్ర మసిధారాతీక్ష్ణతీక్ష్ణవ్రతా!

కావించినావు గోదావరీసుఖవాసము
పరిచితస్థలిలోనఁ బర్ణశాల
నమకూర్చినా వాశ్రమముతోడిపాటు సీ
తారామచంద్రవిహారభూమి
నెలకొల్పినావు చిన్నిసరస్సు నొనదాని
నీలోత్పలస్వర్ణనీరజముల
నిలిపినా వాకరమణీయ వృక్షచ్ఛాయ
జానకీరామ విశ్రాంతిపీఠి

మఱపునకుఁ దెచ్చినావు లక్ష్మణకుమార!
అన్నవడి నెల కయ్యయోధ్యాపురమ్ము
నిమ్మహారణ్యమందె నే యింద్రభోగ
మమర పదవియు స్వర్గసౌఖ్యము ఘటించి

ఏదో రాజ్యము నీకు నీవలయునే యేతెమ్ము సింహాసనం
బారోపింపుము దేవ రాఘవ ధనుర్జ్యారోపితాశీనిన
క్రూరాకారశరమ్ములతో నిలుతు నీకుం బ్రక్కగా నన్న నీ
తీరుం జూచి జగత్త్రయం బదలిపోదే నాఁడు రామానుజా !

సమ్మైపోయెను క్రోధశాంతులటులన్ సంరంభముం జూపి సం
యమనం బంతటిలోఁ బొనర్చితివి రామాజ్ఞాప్రకారంబుగా
శమితంబై జ్వలదగ్ని చందనముగా సాక్షాత్కృతం బయ్యెఁ బ్రా
ణముద్వైంజామి మంథరాయుతమునన్ గైకేయి కానాటికిన్.

గుణ మగుపడ్డ నైజ మనుకొందువు, దుర్గుణ మున్న సుంత నై
రణ మొనరింపనేర వపరాధము దైవతపీతినుండి ల
క్ష్మణ ! డిగకే విచారణను సల్పినచో నరజాతి భూమిపై
మనుటయె దుర్లభంబనఁడె మా రఘురాముఁడు నాఁడు లక్ష్మణా!

హృదయము నెప్పు డూర్ధ్వమునకే పరకించుచుకి యీ నరత్వమ
న్నది యొకలీలఁ జేయఁ దెలియుంటను నే మనుజస్వభావ మా
పదవిని డిగ్గకే పతితపావనుఁడన్ బిరుదంబు రాదు మా
చదు వౌర రామచంద్రునికె సర్వము హృద్గతమాయె లక్ష్మణా!

పరులకె కాని దైవ మనుభావము నా రఘురామమూర్తికే
నరుఁడ నటన్న భావమె మనంబున నత్యభిమాన ముంటనే
నరున కుదారజీవనఘనత్వము నంతె యనుగ్రహించెఁ దా
నెఱుఁగున దైవమేని మును పిన్నను నట్టికృపాసహిష్ణుతల్.

ఎపు డొకకే సుఖంబయి కొంకినఁ గావలెనన్నఁ గూడఁ గ
ష్టపుఁ బడి యున్నదే కడయఁ గాఁని దైవతకోటికన్న ని
ల్లపు డొకదాని నొక్కటిగ నంటుక వచ్చుచుఁ బోవు కష్టసౌ
ఖ్యపుఁ గలగల్పు గల్గు నరు లన్నను బ్రీతి జనించు లక్ష్మణా!

కన్నెలు కన్నెలే యగుచుఁ గల్పము లేగిరఁ గాని తల్లులౌ
టన్నది లేనె లేఁ దయపు డందఱు నొక్కటె కాని పెద్దలుం
బిన్నలటంచు లేనపుడు బింబముకుం బ్రతిబింబ మంచు లే
కున్నపు డింక స్వర్గ మదియుండియు నేమిఫలమ్ము లక్ష్మణా!

పరుఁడే యాభరతుండు నీయటుల నే ప్రాణాధికుం డైన సో
దరుఁడే కా రఘురామచంద్రుల కెటుల్ దండెత్తినాఁ డెంచు న
ద్ధరతం జూపితి వల్లనాఁ డెఱుక లేదో నీకు నామాత్ర మ
త్తెఱఁ గల్లెన్ భవదీయ భక్తిగరిమోద్రేకంబె సూచించెడిన్.

నీదియ కాదె రాజ్య మది నే నెటు లేలుదు నేలుఁగాను నీ
పాదుకలే యనన్ భరతుభక్తికినై రఘురాముఁ డెంతొ యా
మోదముఁ జెంద ఖేదమును బొందెద వగ్రజప్రేమ యింక నే
సోదరుఁడేని నీయటులఁ జూరగొనం దగఁ డేమి లక్ష్మణా!

అడవికిఁ బాఱఁదోలెఁగద యా సవతమ్మ యయోధ్యనుండి మా
కడసెడి రాజభోగ మెడఁబాపి భళీ! భరతా! యిఁక రామునిం
గొడుకుగ గాక పాదుకలు గూడ హరించితి విప్పు డీ నగం
బిడి యనునంతదా కరిగె నేలొకొ నీహృదయంబు లక్ష్మణా!

ఉదయము నిత్య మీవు శిరసొగ్గడి పాదుకలాటచేత నీ
మది కవి యన్నఁ జాల నభిమానమె యందుల కే నటయ్య యీ
వ్యథ తిరుగన్ రచించుకొనవచ్చును భాగ్యము లేక బంగరో
కొదవయె యియ్యరణ్యమునఁ గొయ్యనుమం గొనతంబు లక్ష్మణా

తొడిగెడు రామపాదుకలఁ దోడ్కొని పోవుచు నీకు మాఱుగా
నిడిమొదరాజ్యపీఠి నసఁడే భరతుం డిఁక వీని నింతతో
విడిచితి నే ననండె రఘువీరుఁడు దాఁ దిరుగాడు టెట్టులో
యడు గిడరాని కంటకసమాకుల మివ్వనమంచుఁ గుందితే?

అవి చన నేమి లే తిరుగ నట్టివి వేఱ ధరింపఁబోఁడె రా
ఘువుఁ డని లోన నెంచు నవకాశమె లే నటుకల్గ రాజగా
రవ మిడి యల్లపాదుకల రాముఁ డిడెన్ తనమాఱుఁగాఁగ న
య్యవియును రామునింబలెన యప్రతిమానములొక్కొ లక్ష్మణా!

మొదలే తల్లికి వెన్కఁ దల్లిగద వ్యామోహంబునన్ జూచుకొ
న్నదిగాఁ గన్నులఁ గన్నబిడ్డలుగ బాల్యంబాదిగా నెన్నఁడే
నెదురే పల్కనివారుగా భరతుఁ డీ రేకం బెకా యేమి యా
డదమో లక్ష్మణ! కారణార్థమిటులుండెన్ గైకరూపంబుగన్.

ఎక్కడికి నక్కడికి సరిలే యటంచు
నోర్చుకొని యెంత మనసు గుదుర్చుకొన్న
నడవి యనినప్పు డడవియే యగును గాని
యొక్కనాటికి నేని యయోధ్యగాదు.

సమశీతోష్ణసుఖప్రదంబు బహుసస్యశ్యామలంబుఁ ఫల ద్రుమసంశోభిత మైన కోసలమునందుఁ సర్వసంపత్సమృద్ధమయోధ్యాపుర మొప్పు దేప్రకృతి కాంతాగర్భశుక్త్యుత్తమో త్తమముక్తాఫలవైఖరిఁ ధళధళోద్యత్సౌధపారంపరిన్.

వివిధపుష్పోద్యాన విశ్రాంతి వేదికా
 సుఖవాయుసేవ నోత్సుకజనమ్ము
నవనవోన్మేష సౌందర్యలక్ష్మి రత్న
 దర్ప ణోపమిత రథ్యాతలమ్ము
జనపదాగత ధాన్యసంచయ క్రయ వస్తు
 సముదాయవిక్రయ సాముగవము
తత్తత్ప్రదేశ నూతననిత్యనిర్మిత
 లీలానివాస కేళీవనమ్ము
సకల రాజకీయసంస్థా వ్యవస్థాధి
కారివర్గ ముఖ్యకార్యనిలయ
శతశతాధికమ్ము సాకేతనగరమ్ము
స్మృతిపథమ్ముఁ బాయు బెటుక్షణమ్ము.

సరయూమాతృక్షీరము
మఱువదయోధ్యాపురీకుమారిక వృద్ధిం
బొరసియు నెప్పటి కపుడే
చిరనూతన మైనయట్టి శిశుసమ్మితమై.

పరిసరోద్యానములలోఁ బ్రభాతములను
వివిధపుష్పోపచయము గావించుపువ్వు
లావికాగీతికలకుఁ దాళములు వేయుఁ
దన్నది సదా తరంగహస్తములతోడ.

తటము నెటు చూడ బ్రాంతకాంతారవాసి
పరమనిష్ఠాగరిష్ఠతపస్వి పాద
చిహ్నముద్రిత మెందు దర్శించినార
లీర లటువంటి పుణ్యవాహినిని తిరిగి.

నదికి రేయి జలక్రీడ నడిపిపోవు
నప్సరోజన దివ్యదేహములనుండి
లులిత మగుచుంటఁ దన్నదీజలము సతము
లలితలలితంబు లాలితలాలితంబు.

ఆయెడ ఘట్టఘట్టవివిధాసనపాళి నిషణ్ణులై త్రయీ
గాయనగాయనీమణులు గాన మొనర్చుచు నుండరే యుష
ష్నాయములంగుఁ బ్రత్యుషఃసత్తును గేయముగా నొనర్చి స్వ
ర్గీయపదాతిశాయి యయి కేవలబ్రహ్మపదమ్ము నంటఁగన్.

ఆముఖబ్రహ్మతేజము సహస్రముఖంబులఁ గామధేనుచిం
తామణులట్లు శిష్యసముదాయము కాఁకలి దప్పి తీర్ప బో
ధామృత మిచ్చుచుండరె మహామహితాత్ములు మౌనిచంద్రులం
దేమి వచించుచుండిన నిశ్వరవాణి ప్రతిధ్వనింపఁగన్.

ప్రాశన కిన్నియంబువులు పర్ణములున్ ఫలముల్ గదా తపో
ధనులు బ్రహ్మవాదులు పరాశరముఖ్యఋషీంద్రు లీశ్వరా
దేశ మభిస్వరింపరె శ్రుతిస్మృతిరూపము గాఁగ మేఘ గ
ర్జాశతముక్తకంఠముల సర్వము యోగబలమ్మె వారికిన్.

ఫలమె భుక్తికి నటు గాని పక్షమందు
నట్టి దేవో యుపక్వపదార్థ మంతె
యన్యజనమున కే నవధాన్యములను
నేల నెవరేని దున్ని పండించు టెల్ల

అతిథిపూజాపరాయణు లర్చ్యమాన
హరిహరపితామహులు పురుషార్థపరులు
బ్రహ్మతేజఃప్రపూర్ణులై పరిఢవిలరె
యజ్వ లప్పురిఁ బ్రజ్వలితాగ్నులట్లు.

సరయూతీర శిరీషపుష్పవన సంచారం బయోధ్యాపురీ
సురుచిత్వానుభవంబు లో మఱపువచ్చున్ వచ్చినం గాని త
త్పరమామ్నాయ పవిత్ర శీతల వచోధారాభిషేకమ్ముఁ ద
త్పురవాసి ప్రబలానురాగము నొకప్డున్ జ్ఞప్తికిన్ దప్పునే.

మిన్నున్ మన్నును గానరానియటు గ్రమ్మెన్ జిమ్మచీకట్లు నా
యన్నా! లక్ష్మణ రాక్షసాదులము ఘోరారణ్యమేగాక యా
పన్నంబైనది కాళరాత్రియును పాషాణంబునం దొంటినే
యున్నావా? యటు పర్ణశాలఁ జొరరాదో నీవ్రతంబొప్పదో.

అదిగో ఘోరతరార్భటుల్ వినుటలేదా? విన్ననేమాయె నం
టవు గాఁబోలును నీమనంబునకు ధ్యానంబందె యున్నావు దా
నవు లేరే నిటు ద్రక్కఁగా మొదలినంతన్ జేత విల్లందుకోం
దువుగా లక్ష్మణ! డించివేతుగద చిన్ముద్రన్ సమున్నిద్రతన్.

అటులన్ జూచిన నెంత ఘోరము మనుష్యవ్రాతముం బట్టి తం
పటలం బెట్టుచునున్నవా రసురు లీప్రాంతంబునం గూడ నెం
తటిదుర్గంధమొ చుట్టవేసినది నీ నాసాపుటంబందె చొ
చ్చుట లేకున్నదొ రాముఁ డాజ్ఞ యిడకచ్చో నీవు పోనేరవో.

ఆ ముని పాప మెవ్వఁడో కదా! యటు పట్టుక యంటఁదీతు రే
చీమలమట్టి కింకఁబయిఁ జెందుటయా యొడలెల్ల వాఁడిలే
గా మఱినెత్రు భైరవులు గ్రమ్ముచునున్నవి కళ్ళు వానియం
దేమియు లేదు దోసమని యీశ్వరచింత యొకందు దక్కఁగన్.

ఎవఁడొ రక్కసుఁ డేదొ వచించుచుండ
ఖరునితో దుతఁ దోడి రక్కసులు వినఁగ
వింద మొకవేళ మీర లీ విపినమునకు
వచ్చుటాదిగ నడచినవార్త లేమొ.

నరు లోకముప్వ్వ రీమునవనంబును జొచ్చి స్వకీయ మట్టు లే
ర్పఱచుక పర్ణశాల నదె పంచవటిన్ నివసించుచున్న వా
రిరువురు వారిలోఁ బురుషు లింతి యొకర్తుక యెల్లవేంట నొ
క్కరు విడనింక నొక్కరుగఁగాచుచునుందురు వారలాయమన్.

ఎటఁ బొడగట్టువాని నటనే పుటమార్ప వ్రతంబు గొన్నవా
రట! యిటువంటిపాముపగ రాక్షసు లన్నను గాని బాధ నొం
దుట సహియింపనోపరట దోమయుఁ జీమయు నేని యబ్బ! యి
య్యటవిని నేఁటికిన్ వెలసి రన్నయుఁదమ్ముఁడు రామలక్ష్మణుల్.

నరులన ద్వేషభావమున నా వధియించుట పాడుపొట్ట కీ
శ్వరుఁ డటుపెట్టగా మనకు భక్షణ చేయని చేయరే గదా
పోరిగొన నేటికో మనల బుద్ధి గలార మటంచుఁ జాటుకొం
దురు నరు లంతకంతకు నధోగతిలోఁ బడిపోవుచుండియున్.

పసులవిధమ్మునన్ దనుజభక్షణ కేర్పడువారికిన్ దపో
వ్యసనము వ్యర్థమంచుఁ గద భంగమొనర్తురు దానదైవ వి
శ్వసనము లేదటంద్రు మునిబాలికు లట్టులెయైన నేటికీ
యసురుల కొక్కలంకనె శివాలయముల్ నవలక్షకోటిగన్.

మృగముల్ పక్షులు మీకు మాకెటులనో మీరేమాకట్టులే
భగవన్నిర్ణయ మన్నఁగాని మదకే పట్టించుకోబోరనా
దిగ నీవచ్చెడిదారి కడ్డుపడి భ్రమందింపఁగఁ బై పత్తు రీ
విగ నెట్లీ మరుపద్రవం బడచి స్వామీ! మమ్ము రక్షించెదో!

పొడిచినది చుక్క చీకటు
లడఁగెడి దూరుపదె తెల్లనాయెను జెవులం
బడుచుండె విహగరుతములు
గుడి వైతాళికుల మేలుకొలుపులు వోలెన్.

ఎదురెదురన్ ధ్వనించు సెలయేటికి నావలికొండ పొల్పునం
దుదయముపక్షి రెక్కలటులూగుచువాలుచు నొయ్యనొయ్యలో
నొదుగుచుదూరదూర మగుచుండెడి నీడలఁజూచియన్నయున్
వదినెయు నీవు సూర్యభగవానున కర్ఘ్యము లీయవత్తురే.

* * * *

ఎవ తెవరిఁ గూర్చి శోకించె
దవు స్వామీ! యవిగో! యశ్రుధారలచారల్
మిగుల మలినమ్ము లొనరిచి
నవి శుద్ధసువర్ణదర్పణకపోలములన్.

మతిఁ బుత్రవిరహహేతుక
పితృమృతియే గాక దుఃఖపీడితజీవ
న్మృతమాతృశోచనీయ
స్థితియుఁ గలంగించుచున్నదే సౌమిత్రీ!

ఆస్వస్థానమునందు నున్నయెడ జ్యోత్స్నాపూర్ణిమారాత్రిన
ట్లాస్వాదింతొ ప్రియాద్వితీయుఁడవుగా నారామదేశమ్మునన్
నాస్వామీ! యెటువంటిరేయి యెటుశూన్యప్రాయమైపోయె న
ర్వస్వమ్ము కటితపాత్రమ్మునకె ధారం బోసికొంటే ప్రభూ!

ఆయుద్యానసరోజలాంతరితతీరానేకభూమీరుహ
చ్ఛాయాదృశ్యసహోత్సుకప్రియసఖీసంయుక్తనాకావిహా
రాయత్తంబులు పూర్ణిమానిశలు వాయంబోవు చిత్తంబెటుల్
స్వాయత్తీకృత మైన నాయనుభవం బాలాటి దేనాఁటికిన్.

కడచెన్ బూవులపండుగంబలె నదో కాలం బదో జీవితం
బెడ మైపోయెడి నాఁడునాటి కకటా! యింతేసి సంబంధ మే
ర్పడకే వేర్పడుచుండె సుందరదివారాత్రంబు లెన్నెన్నొ యె
క్కడిదీతావిధి యిట్టి వింకఁ బడునాల్గా హా! వసంతర్తువుల్.

చూడన్ లేమర తంద్రివల్కలమటుల్ చుట్టంగఁ గంజూపులే
నీడల్ వాఱెడి మేని కొత్తిడి యగున్ నీ రౌను మాగుండ్రవే
లాడన్ జొచ్చె నవేమి టోయి! తలనీలాలన్ జడల్ గూడ నా
వీడన్ రాదొకొ వీనినీవ్రతసమాప్తిన్ జేయు పర్యంతమున్.

ఇది పీతాంబరమా? మఱే దయినఁ గానీ హేమచేలంబ? నీ
మది కెట్లొప్పెనొ యెన్నొ యెన్నొ జనకక్ష్మాజాని మొన్మొన్న నే
గద మాస్వామికిఁ గట్టబెట్టె మధుపర్కంబుల్ మహార్ఘంబులన్
మదరున్ వల్కలమా వ్రతంబ కరుణాదూరంబ ధర్మంబకో.

కన్నన్ నీకిదు వేళ నాజనకుచేఁ గళ్యాణపీఠమ్మునన్
బన్నీటన్ గడిగించుకొన్నయవి యా బంగారు పాదమ్ము లీ
కన్నీటన్ గడుగంగఁ జాల మనసాఁ గన్విప్పి తెమ్మిట్లు న
గ్గన్నయ్యా! యెపుడున్న వేగదర ధ్యానమ్ముల్ తపోనిష్ఠలున్.

నీ వీరాసనబంధనిశ్చలత ధ్యానింపఁగ ధ్యానింప ము
న్నా వెల్వడ్డవి దుఃఖబాష్పములు గా వానందబాష్పమ్ములన్
భావావిష్టత గల్గెఁగాని యది నీ బ్రహ్మైక్య సంధానమా?
శ్రీవైకుంఠవిహారమా! తెలుపుమా! క్షీరాబ్ధిసంచారమా?

లోకమ్మున్ మముఁజూచినవ్వెకొనుచున్ లోలోనఁ బుష్పంబెదో
యాకంటం బడ వెల్లడింతువటరా యానందహాసమ్ము నం
తే కాదే సుమవృత్తాశ్రువుల్ గురుతువే ఈపుష్పలోకమ్మునన్
నీ కేదో పరిభాష యున్నయటులన్ మాచందమే తెల్పరే.

పువ్వులుగూడ మోహపడిపోవుచు నీమెయి వ్రాలి బంగరుం
బువ్వుల పూజ గూర్చినవి పూర్ణసుధాకరుఁ డిచ్చినాఁడు నీ
కివ్వరమూర్తిమంతునకు నెవ్వఁడొ కప్పురపున్నివాళి నీ
నవ్వొక నవ్వ దృగ్విలసనం బొకనైన ననుగ్రహింతువే.

ఎవరో పాపము దేవకాంత యగునో! హేలాగతిన్ వచ్చియా
సవడెన్ నీనవకోటిమన్మథవిలాసస్ఫూర్తిమన్మూర్తికిన్
వివశం బై పడి లక్ష్మణా! యొక కృపావీచిన్ బ్రసాదించి తే
ర్చవె ధ్యానస్థితిఁ దెల్లవాఱిచి తదాశాజ్యోతి చల్లార్తువే.

పువుఁబుట్టంబుగఁ దోఁడు కింజిపురుసొమ్ముల్ తీవయొడ్డాణముల్
తవణింపన్ మెయిఁ బాఱుటాకునఁ బయంటన్ దీర్చి నీచెంగటన్
సవిలాసంబుగ నిల్చియున్నయది సాక్షాదింద్రచాపంబటుల్
రవ కన్నెత్తినఁ జాలు నింక సకలీరస్వర్గసౌఖ్యం బగున్.

తెరచితి గాని కన్ను లటు తీక్ష్ణములైన విలోకనమ్ములం
బఱపెద వేటి కోయి శిశుమానసమూర్తులు గారటోయి యా
సుర లోక నందు సుందరులు శుభ్రహిమమ్ములవంటివారు నీ
వెఱుఁగనివాఁడవా? యెవర పే వనుచుఁ నిరసింపఁజూతువా.

కను తెఱచువఱకుఁ దెఱచిన
కను తెఱచినయట్టు లుండఁగాఁ గాచుకొనెన్.
కనికరము లేదె పాపము
వినుచు నదో యాలకింపవే సుమహాత్మా.

సిరితోఁ బుట్టువుగా జనించిన ఘృతాచీ నామక క్షీరసా
గర రాజేంద్రకుమారి సచ్చరిను స్వర్గంగాప్రవాహంబులో
కర ముక్తాఫలము ల్గాయత్నకృతి రంగద్రంగవల్లీ నిరం
తర సౌభాగ్యము యేంద్రనీలమణి సౌధప్రేంఖికావేదికన్.

వవలున్ రేయును భేద మెఱ్ఱఁడక శుభ్రజ్యోత్స్నతో సర్వకా
ల వసంతోత్సవ నిత్యయౌవన మహోల్లాసంపు సంపద్ఘనం
బవు స్వర్గంబును వీడగావలసె నింద్రాజ్ఞన్ దలన్ దాల్చి నీ
వెవరం చింత తృణీకరించెదవటోయీ! దేవకాంతన్ ననున్.

ఆప్రాణప్రతిమా ప్రియావిరహబాధాంతంబు గావించి స్వ
ర్గప్రేమామృతధారలోన నినుఁ బర్యాప్లుతునిం జేసి ని
త్యప్రీతుం బొనరించుచుండు మన నీ వా దేవతారక్షణా
ర్థ ప్రాదుర్భవ మాదిశేషునవతారంబంట వింటిం జుమీ.

నట్టువవేళయందునను నాఱయొడలన్ ధరియించుకొన్న పూఁ
బుట్టములోఁ గిసాలయవిభూషలతో నిటు వచ్చి సన్నిధిన్
మెట్టినదానికిన్ దగిన మేలొనఁగూడెను పోయివత్తు నీ
యిట్టికృతిన్ మహేంద్రునికి నెంతటి చిన్నతనమ్మొ చూచితే.

ఇది గంగాజలకేళిఁ దేలి దివిలో నే కల్పకచ్ఛాయనో
మదనారాధనఁ జేయు వేళ సుమి మామా యిష్టసంసిద్ధి క
య్యదనున్ సైత మతిక్రమించెడిని జా గౌనేని యంతంతటన్
మది వాహ్యాళికి నైన నందుకొనఁబోదున్ దోడిస్వఃకాంతలన్.

లీలాతాండవ మాపయిన్ జరుగు హాళిన్ దివ్యలావణ్య వ
స్త్రాలంకారధగద్ధగప్రభలె దేహాచ్ఛాదనల్ గాఁగ ద
ద్వేళాభంగిమ భంగికాతుకటనన్ దేవర్షి బ్రహ్మర్షులే
పోలం జొచ్చెద రీ ఘృతాచి ప్రథమస్తోత్రార్హతత్క్రీడలన్.

నరలోకమ్మనరున్ సుదుర్లభము స్వర్ణస్వప్నరూపమ్ము మా
సురలోకమ్ముసుఖమ్మునిన్ వెదకుకొంచున్ వచ్చియున్ వెనక్కున్
మఱలింపంబడుచుండె నేమి నరజన్మం బెట్టి భోగిత్వమే
తెఱఁ గైపోయిన దెంతగా వగచునో దేవేంద్రుఁడీ ధిక్కృతిన్.

నీవు గృహస్థుఁడౌ టెఱుఁగనేరఁడొ భంగముకాదొ దేవతా
స్త్రీవిషయమ్మునన్ బరసతీవిముఖవ్రత మింద్రుఁడంపె నా
జ్ఞావిధి వచ్చియున్నయది సన్నిధి కిష్టమొలర్పకుండినన్
బోవును పాప మాగ్రహము పూనకు మేమనుచుంటిలక్ష్మణా!

ఈవు ఘృతాచి వైన మఱి యెవ్వతెవేని పిశాచి వైన నా
క్రేవల నౌకఱకే యనృతకిల్బిషమున్ సహియింపనోప నిన్
దేవవిభుండు పంచు నిటు దివ్యులతో దివి నున్నవాఁడె? యా
రావణుచేత లంకను చెఱం బడియుండఁడటే మృషాకృతీ.

దివి దాఁకన్ బని లేదు పో భువిని ప్రాదేశమ్ము మాత్రమ్మ నీ
వవలం బోయెదె నే ననుజ్ఞ యిడ కావా! యింగితజ్ఞాన శూ
న్యవు నీ వౌటయె గాక యెంత యవమానప్రాప్తుని జేయుచుం
టివి యయ్యింద్రునిగూడ నేర ననుకొంటే నిన్ను నీ పాతమున్.

నిర్యత్నంబుగ వింటి పైఁ గరుగుచుండెన్ జేయి యాశ్చర్య మా
శ్చర్యం బంత పరూధి భంగ మయి యజ్ఞధ్వంసిసీతాటకా
చర్యాలాపన బుద్ధి కేర్పడియె నిస్సందేహ మీ వేదా దు
ష్కార్యాలోచనయా నిశాచరివి స్వర్గస్త్రీవె దుర్భాషిణీ.

ఖరజిహ్వాసహితంబుగాఁగ వికృతాకారం బెదో కంటి ముం
దరగా నాఁడె నిర్నిమిత్తముగ సంధానమ్ము గావింతు నేన్
శరమున్ జాపముకట్టె యొక్కనిముసానన్ గామరూపమ్ముతో
నొఱగున్ నీనిజరూప మప్పటిసు బాపన్ దాఁటకన్ బోలుచున్.

జీవధనమ్ము దక్కనది స్త్రీవగుటన్ వధియింపఁ జూమ్ము నీ
త్రోవను బొమ్ము నీదు కలరూ పెఱిఁగించుక రాకుమీ కుటీ
రావరణమ్ము చాయఁ గల నైనను గాని సహింప నింక నా
యీవిలు నమ్ము లేను సహియించిన నిన్ నరమాంసభక్షిణీ.

నిక్కపు దేవకాంతవలెనే కనుపట్టెన కామరూపవు మా
రక్కసియా యిదే ఋషిపరంపర నిత్య మెఱుంగఁ జెప్పు నా
మ్రుక్కడియయ్యెనేనిఁ గడు మోసము తండ్రి! యదేమి రూపమా
ముక్కొక దూలమే యదియ మూలముకో నరవాసనం గొనన్.

ఆశ్రమభూములందు ఋషులాడుమాటయు మాటగూడదూ
రశ్రవణమ్ముఁ జేసి యిది రాక్షసజాతి కెఱుంగఁ దెల్పు నా
విశ్రవసుండు దీని కిడె విద్యను దాని నోరుం డెఱుంగఁ డ
న్యాశ్రయ మింక నీయసురులందున లేనటులన్ విధించుటన్.

పాపిష్ఠురాల కానా
యాపన్నంబలెను యేదో యాడఁగనుంటే
యీపగిది నెందటెందటి
నాపాట్టం బెట్టుకొంటి వన్యాయముగన్.

ఏ దురుపద్రవక్రియకొ యే నిటు వచ్చినదాన గాను మీ
పాదములాన! మీరలు స్వభావముగాగనె దేవతాప్రియుల్
గాఁదటుచున్ వినంబడును గాన సురాంగన వేష మూనితిన్
గా దన నాకుమాత్ర మిది కావలెనే కరుణింపఁగావలెన్.

ఆబృందారకకోటి సర్వమును మా యంతఃపురీదాసదా
సీబృందం బిఁక నంచు లోకులి ఘృతాచీ దేవదాస్యాకృతిన్
నేఁ బూనన్ మది నెంతో సిగ్గిలితి కానీ నీవు గుర్తించి నా
కీబాధన్ దొలఁగించి వైచితివి నీవే యీ మనోదేహముల్.

పంచవటి

నీచెలిమిన్ గడించి పావనించుక వచ్చిన నాఘృతాచిపా
త్రోచిత మైనభావ మదమోగ మొనర్చెడివట్ల సర్వమి
థ్యాచరణం బొనర్చితి దయామయి లీర లెఱుంగ లేర పై
పై చెఱలాడు ప్రేమ కిఁకెఁ బాపము పుణ్యమటన్నశంకయే.

తోడన్ వచ్చి ఫలంబు లేని కొనితెత్తున్ లేర చేదోడు వా
దోడై యూర్మిళ యూడిపడ్డ దనిపింతున్ జూడరా నన్ గృహం
జూడన్ గావలెగాని యెంత యయినన్ జూపించి సంసారపుం
జాడన్ మాటికి నొక్క క్రొత్తరుచి నాస్వాదింపఁగాఁ జేతురా.

నరమాంసాశన మింతతో విడుతురా నాదైవ మం చెంతురా
చరణం బంటి వచింతురా యొదలివంచప్రాణముల్ నీవెరా
పరిచర్యావర మీయరా వలపు నిల్పన్ శక్యమే గాదురా
కరుణం బోలవురా యొకించుకయినం గానీ తపోధ్యానముల్.

మాయన్న యిడిన నా మాణిక్య గృహమున
నో మోహనా! మన ముందమింక
దాచుకొందుమర శుద్ధాంతంబునన్ నిను
సౌందర్యమధుకలశంబ రమ్మ
విహరణమ్మునకైన వెడలనీయను జమా
నొంటిగా నే వెనువెంట లేక
చొరకుండు లేర యీశూర్పణఖాభోగ
లీలామయుండవై లిప్తలిప్త

నోఁచి పుట్టితి విట్టి యెందులకుఁ జేడె
సీతమఱదివి త్రిభువనజేత యైన
రావణబ్రహ్మ బావమఱంది వగుదు
వెంతలో నెంత గొప్ప యదృష్టరేఖ !

ఓయీ ! యెట్టినిశాచరీపాతకయో యోచించితే దీని యీ
మాయావాగురలఁదగుల్కొనితపోమాహాత్మ్యముల్ వాసియ
న్యాయంబైరిట నెందఱెందఱొ ఋషుల్ నాతండ్రి! యేమేనియుఁ
బ్రాయశ్చిత్త మొనర్తువే యదెయెదో వాక్రువ్వఁబో నుంటివే.

సత్యము నొవ్వఁగొంటి నినుఁజంపఁగఁ జేయిక రాదుగాని దాం
పత్యముగూడనా మనకుఁ బాతక! చూచితె యీనరాసుర
వ్యత్యయ మట్టు లుండ విననైనను నే విననేర నిట్టి దు
ష్కృత్యపుమాట, పావనగృహిన్ బ్రకృతంబుననో వ్రతస్థుఁడన్.

రోదింపన్ ఫలమేమి నీశ్రవణనిర్మూలంబె యాఁగావుతన్
నీదూరశ్రవణమ్ములోఁడ నిఁక నంతే నీవసింపట్టులే
గాదా ఘ్రాణముగూడఁ జూడు వరమాకాశమ్మునన్ నీదు వ్యా
పాదం బంతయు నీకి యెంతటిభయోత్పాతంబుగా నుండెనో.

స మా ప్త ము

Printed at Bharathi Press, Tenali P. I. C. No. 36
11th September 1945. 2000 copies.